"నేను నా పనిని మెచ్చుకుంటాను"

కళలూ, సంస్కృతీ, జీవితాన్నీ ప్రేమించడం ద్వారా ఆనందాన్ని అన్వేషిస్తూ ఉంటాం. ఆ పరుగులో దేవుణ్ణి కోసం చేసే, కృషి రూపంలో వుండే, "కళ" కూడా ఉద్యోగం, పని, వృత్తి — ఏదైనా — కళగా స్వీకరించ తగ్గదే. దానివల్ల లభించేది ఎంతైనా, నైతిక విలువా బరువూ బాధ్యతా అన్నిటితో సమానంగానే ఉంటాయి.

కళను కళారాధకుడు ఏ విధంగా ప్రేమిస్తాడో, ఎలా సాధన చేస్తాడో, సిద్ధి పొందటాన్ని ఎంతగా కోరుకుంటాడో — అలాగే మనం కూడా. జీవితాన్ని సుఖవంతంగా, తరళంగా ఉంచుకోడానికి చేస్తున్న "కృషి"ని మనవంతు వచ్చిన కళగా ఆరాధించడం అవసరం. అంతే కాకుండా, ప్రతిపని ఉత్తమమైనదీ, పవిత్రమైనదీ, అనే యథార్థాన్ని మనం మరిచిపోకూడదు.

ప్రూఫ్ రీడింగ్ ప్రతిముద్రణాలయంలోనూ మామూలుగా జరిగే పనే. చిన్నచిన్న కుతర లేఖలూ, ప్రకటనలూ మొదలుకొని, గొప్ప గొప్ప గ్రంథాల వరకూ, అన్నీ రెండు మూడు సార్లు ప్రూఫ్ రీడింగ్ జరిగినవే. ముద్రణాలయంలో ప్రూఫ్ రీడింగ్ విభాగం జీవనాడి వంటిది. అయినప్పుడు, ప్రూఫ్ రీడర్ స్థానం ఎంత ముఖ్యమైందో తెలుస్తూంది. సుప్రసిద్ధ గ్రంథాలకు ప్రూఫ్ రీడింగ్ చేసిపెట్టిన వారంటా, వారోపండితులేనని వినిండి.

పుస్తకాలు ప్రచురణలయ్యే ముద్రణాలయంలో పనిచేసే ప్రూఫ్ రీడర్ కూ పత్రికల్లో — ముఖ్యంగా దిన పత్రికల్లో పనిచేసే ప్రూఫ్ రీడర్ కూ అనుభవాల్లో అంతరం ఉంటుంది.

ప్రూఫ్ రీడర్ బాగా చదువుకున్నవాడుగా ఉండటం అవసరం. వివిధ విషయ పరిజ్ఞానం అతనికి మంచి గౌరవాన్నీ, పరిభాషా నైపుణ్యాన్నీయిస్తుంది. వివిధ రచనలను చదివి, పరిచయం చేసుకుంటూ, తప్పులుదిద్దగల సామర్థ్యం అతనికి ఉండి తీరాలి. సంస్కృతం, ఆంగ్లం వంటి ముఖ్యభాషల్లో పరిచయం ఉండటం వరప్రసాదంగా ఉపకరిస్తుంది. ఏ ఒక్క విషయం తెలియకపోయినా, అడుగడుగునా పనంతా పోతూ, సందేహం తీర్చగలిగినవాళ్లు అందుబాటులో లేక, తాను చేసేపని తప్పనే సంతృప్తి కలిగించలేని స్థితి ఏర్పడుతుంది.

తప్పులులేకుండా ముద్రణ జరిగే బాధ్యతను గ్రంథకర్తలు ఎంతో ఆదరంతో ప్రూఫ్ రీడర్ మీద ఉంచుతారు. మంచి సలహాలను కృతజ్ఞతతో స్వీకరిస్తారు. తమకు తెగని సందేహాలను, అతను తీర్చగలిగితే చాలా సంతోషిస్తారు. రచయిత తన గ్రంథాన్ని-అది నవలో, కథాసంపుటో కావ్యపంక్తులనమో, శాస్త్రగ్రంథమో, హాస్యరచనో పరదయినాసరే సిద్ధపరిచి వ్రాతల చేతుల్లో ఉంచటానికి ముందు అది ఒక అవకాశంగా సమర్థుడైన ప్రూఫ్ రీడర్ చేతుల్లో ఉంచడానికి తహతహపడుతూ ఉంటాడు. ప్రూఫ్ రీడర్ సమర్థుడు కాని ముద్రణాలయంలో తన పుస్తకాన్ని అచ్చుకు యివ్వడానికి వీరచయితా యిష్టపడడు.

ఒక వేపు, అందరకంటే ముందుగా, కొత్తరచనను చదవడంలోని మధురానుభూతిని చవిచూస్తూనే — రచయితకు చేయగలిగినంత మేలూ ప్రూఫ్ రీడర్ కోస్తూఉంటాడు. అన్నివిధాలాతీర్చి దిద్దివిరుద్దుగా అందంగాపు వైకాన్ని పూర్తి చేసి, ప్రజలచేతుల్లో ఉంచడానికి తగిన విధంగా సిద్ధపరచడంలో అతని అవసరత ఎంతైనా ఉంది. చదువరులకూ, రచయితకూ ఎంతసేవ చేయగలిగితే అంతా చేయడానికిఅతను ఉవ్విళ్లూరుతూ ఉంటాడు.

అతని బాధ్యత చాలాగొప్పది ఒక్క అక్షరం తప్పుపడ్డా, వేలకువేల ప్రతులు లక్షలకొద్దీ పాఠకుల చేతుల్లోకి అ తప్పులతో వెళ్ళిపోతాయి! ఒక్క అక్షరమే కదా తప్పుపడ్డదని పరిహరిస్తూపోదానికి వీలెక్కడుందీ? తప్పుపడ్డది ఒక్క అక్షరమే అయినా, ఒక్కొక్కసారి అది ప్రమాదకరంగా పరిణమించవచ్చు. అది రచయితో, విలేకరో చెప్పదలచుకున్నదానికి పూర్తిగా వ్యతిరేకార్థం ఇవ్వవచ్చు; లేదా అసభ్యమో, అశ్లీలమో, అపత్యమో కావచ్చు. దాంతో కొంపలంటుకపోనూవచ్చు! అలాంటి ప్రమాదమే జరిగితే ప్రూఫ్ రీడర్ తమిచేతబడటం అంటూ ఎక్కడుంటుందీ? వివిధమైనశిక్షా విధించబడకపోయినా, ఆ తప్పువల్ల అతను పొందే ఆవేదనా, అనుతాపం-ఎంత శిక్షకన్నా కూడా పెద్దశిక్ష అవుతుంది అందువల్ల అతను అనుక్షణం జాగ్రతగా అవధానం చేస్తూ ఉంటాడు.

అతే, పత్రికపనిలో మనం వున్నట్లే ప్రూఫ్ రీడింగులోనూ మా మనస్కుకు ఆస్థాదాన్ని కలిగించే సందర్భాలుకూడా ఎన్నోవస్తూ ఉంటాయి. పోయిగా వచ్చుకునే సందర్భాలు కూడా ఉంటాయ్.

పూర్వం గ్రామాల్లో, అచ్చు పుస్తకాల్లో తప్పులుండవని నమ్మే వాళ్ళుండే వారట! ఆరోజుల్లో ముద్రణాలయాలు ఎక్కడో అరుదుగా ఉండటంవల్ల, వాటిలోని వివిధ విభాగాల్లో జరిగే పనుల గురించి వాళ్ళకు తెలియక అలా నమ్మేవాళ్లు కాబోలు! భాషాజ్ఞానం అంతగా లేనివాళ్లు, అచ్చులో తప్పువడ్డా, దాన్నే ప్రమాణంగా తలఒగ్గే వాళ్ళుంటే నమ్మకా తప్పదు; నవ్వుకోకా తప్పదు

దినపత్రికల్లో ప్రూఫ్ రీడర్ స్థితి చిత్రంగా ఉంటుంది. ఒక వేపు మిషన్ సెక్షన్ నుంచి లయబద్ధంగా 'రొటరీ' చప్పుడు, మరో వేపు సంపాదకవర్గ విభాగం నుంచి టెలిప్రింటర్ల చప్పుడు వినిపిస్తూవుంటాయి. ప్రూఫ్ తీసిన చప్పుడు ఆగీఆగకుంటూనే ప్రూఫ్ బాయ్ ఒక ఫాన్ లా వచ్చి, పరిజిన్ల్స్‌తో పూవుల్ని చుట్టి, గుట్టగా టేబుల్ మీద వేసి పోతూఉంటాడు. ప్రూఫ్ రీడర్లు రిడింగు చేస్తూవుంటారు. విరామానికీ, విశ్రాంతికీ సమాత్రం వీలుండదు. చదివిన ప్రూఫ్‌లు తిరిగెళ్ళడంకోసం ఎదురుగా ప్రూఫ్ కరెక్షన్లుసిద్ధంగాఉంటారు ఎక్కడా పని మందగించకుండా మూవర్ పైజర్ కనిపెట్టి చూస్తూ ఉంటారు. ప్రూఫ్‌రీడర్ మహావేగంతో చదువుతూ తప్పులు దిద్దుతూవుంటే, త్వరత్వరగా అనువదించ్చ ప్రూఫ్ గబగబ వ్రాతతో సరిపడుతూ కాపీపోల్డింగు చేస్తూ ఉంటాడు మరో ప్రూఫ్ రీడర్.

ఇంతలో "పేజ్ ప్రూఫ్" వస్తుంది. మూవర్ త్వరగా కావాలంటూ [illegible] వస్తాడు. ప్రొడక్షన్ [illegible] పనిచేస్తూ పోయింగా గడి [illegible] పెట్టి చూస్తూ పెట్టారు. ఎడిషన్ ప్రొడక్షన్‌వారు తుణంలోనే, కాలం యొక్క వేగం వదనూ లెక్కిస్తున్నట్లనిపిస్తుంది.

ప్రూఫ్ రీడర్ అవసాయ యోధుడలా ఏ సందేహం వచ్చినా, సంకోచించకుండా, ప్రతివాక్యం అర్థవంతంగా ఉందో — లేదో — చెప్పడానికి ముందులకు సంబంధించి వుందో లేదో, వెయికళ్ళతో చూసుకుంటూ, చకచకా పరిగణ తేల్చువెన కాలానికి సమాంతరంగా పరుగుతిస్తూ ఉంటాడు.

క్రమంగా యితర ప్రూఫ్‌లూ, సంపాదకీయం, జేనర్-అన్నీ చదవడం పూర్తయినాకే, అడివాడకుండా వెళిసినట్లు, తెరవియిస్తుంది. కేటలు ఒకటి వెంట ఒకటి మిషన్‌కు వెళ్ళిపోతాయ్

మ్యాన్ ఎడిటర్ అత్యంతబంధువులా, చివరి పేజీ మిషన్‌కు వెళ్ళే వరకూ ప్రూఫ్ రీడర్లతోపాటు ఉంటారు.

* * *

వార్తాపత్రికల్లో సంపుటీ. సంచికా, తేదీనుంచి ఏ తప్పూ పడటానికి వీల్లేదు. పత్రికల్లో, మొదటిపేజీలో, మేటర్‌లో, శీర్షికల్లో, పతాకశీర్షికలో, అడ్వర్ టైజ్‌మెంట్‌లో, డిటో లైన్‌లో, ఇంపోజిటర్‌లో-ఒక్కడా-ఏ చిన్న పొరపాటు జరిగినా హిమాలయమంత పెద్ద పొరపాటుగానే పరిణమిస్తుంది. "కు"-పత్రికాధిపతుల్లో ఏ పేజీకో కర్త; కర్త కర్మ, కర్తె కూర్చుంటాయ్! "న"-పొరపాటూ, పదిలి చేయడం జరిగితే, "అవసరం" అల్లా "అవసరం" అయి కూర్చుతుంది. ఏ పదానికైనా ఏమరుపాటుగా "అ" అనే అక్షరం చేర్చబడటం-లేక-ఉన్నదానికి తీసివేయబడటం జరిగితే వ్యతిరేకార్థాన్ని ప్రసాదిస్తాయ్ "చి"- "చ"-అనే అక్షరాలు ఒకదానికి బదులు మరొకటి ఉంచటం జరిగినా, అలాంటి ప్రమాదమే జరుగుతుంది ఒక్కొకసారి ఒక పదానికి బదులు ఇంకో పదమో, శీర్షికకంద మరో విషయమో పొరపాటున వచ్చిపడవచ్చు. కానీ, అవి ప్రూఫ్ రీడర్ దృష్టినిమాత్రం తప్పించుకోలేవు. ఇదంతా ఎంత అనిర్వచనీయం ఉద్వేగంతో కూడిన పని తమ పేరుగాదనీ ఉంటుంది. పని కత్తిమీద సాముగా మారి సమయాల్లో ఎక్కువసేపూ ఉన్నా పెమ్మటిగా పని చూసుకోడానికూడా కొన్ని సార్లు సమయం దొరకకుండా పోతుంది.

ప్రపంచం నలుమూలల నుంచీ వచ్చే కొన్ని వార్తలను చూస్తూ అలోచిస్తూ రాజకీయాలు, సాహిత్యం, శాస్త్ర-విషయాలలో తమకు పరిచయం కలిగి ఉండటం ఎంత గొప్ప భాగ్యం! ప్రపంచ రాజ్యాలు, రాజకీయ సాహిత్య శాస్త్ర వేత్తలు, సంస్థల గురించి నిద్రలేపి అడిగినా చెప్పగలిగి వుండటం ఎంత గొప్ప అదృష్టం! అంతే కాదు, ప్రూఫ్ రీడర్ అనుభూతి పొందే మంచి చదువరి, చైతన్యం గల జిజ్ఞాసువుగా పరిణతి పొందిస్తుంటాడు — అందువల్లే నా పనిని నేను మెచ్చుకుంటాను.

రాత్రి షిఫ్టులో పని చేసే తెల్లవారుజాములో దూరంగా వుండే తన ఇంటికి వెళ్ళుతున్నప్పుడు ఉదయ సంధ్యా సౌందర్యంలో పూలు పూసిన చెట్లూ మత్తుగా కనిపించే పరిసరాలు అందం. అప్పుడే మేల్కొన్న పక్షుల కలకలరావాలూ అతన్ని నిలువు నీలువునా పులకరింపచేయకుండా ఎలా ఉంటాయ్? ప్రకృతిలోని అణు వణువునూ తనూ అణువణువుపుతనమూ, గాఢంగా ప్రేమిస్తున్నట్లు ప్రపంచ సౌందర్యమంతా తనదే అయినట్లు చైతన్యవంతమైన ప్రపంచం మధ్య తానున్నట్లు, తియ్యని కలలలో, ముందుకు అడుగు వేస్తూ ఉంటాడు.

మంచి రచయితగా, అనువాదకుడుగా, విలేకరిగా రాణించటానికి ప్రూఫ్ రీడర్‌కు బాగా అవకాశం ఉంది-నిత్య సాధనవల్ల భాషాపరిచయం భావనా బలం అతనికి పరిజ్ఞానంగానే ఉంటాయి కాబట్టి.

గ్రంథాలూ పత్రికలూ, దేశ దేశాలకు ప్రపంచప్రజానీకానికి చేస్తున్న సేవను విలువ కట్టవలసి వచ్చినప్పుడు ప్రూఫ్ రీడర్ జీవితాలు కూడా మానవ సేవలో పునీత మౌతున్నవన్న సత్యం తప్పకుండా స్ఫురించకపోదు!

(ఆకాశవాణి సౌజన్యంతో)

ఆసియాకు, యూరప్‌కి మధ్య సరిహద్దు ఏది?

ఎడ్వర్డ్ ముర్రాయేవ్

శ్రేష్ఠమైన మానవ శాస్త్రాన్నిబట్టి, తెగలనుబట్టి, లేక భాషలనుబట్టి ఆసియాకు యూరప్‌కు మధ్య సరిహద్దును నిర్ణయించడం సాధ్యంకాదు.

పరిజ్ఞానంతో ఆసియా, యూరప్ ప్రజల భాషలకు, సంస్కృతికి చాలా తేడా వుంది. అవి పూర్తిగా స్వంతమైనవి అయినప్పటికీ, "ఆసియాకు చెందిన" భాషలనేవిగాని, "ఆసియాకు చెందిన ఒక ఆర్థిక వ్యవస్థ" అనేదిగాని లేవు.

భాషలను తెగలనుతెగలను బట్టి ఆసియాకు, యూరపియన్, టర్కిక్, మంగోలియన్ ఫిన్నో-ఉగ్రిక్ ప్రజలు యూరప్‌లోను, ఆసియాలోను విరివిగా స్థిరపడ్డారు. ఒక్కొక్కప్పుడు వారు, ఆ ప్రజలు నివసించే ముఖ్య ప్రదేశాలనుంచి దూరమైపోయి అత్యేకంగా తెగగా ఏర్పడి పోయారు. ఉదాహరణకు, మధ్య యూరప్‌లోని హంగేరియన్లు, లేదా టర్కిక్ భాష మాట్లాడే ప్రజలు (చువాష్, టటార్స్, బష్కిర్లు) వాళ్లా ప్రాంతంలోను, కాస్పియన్ వల్గపు ప్రాంతాలలోను తూర్పు యూరప్‌లోను వున్న మంగోలియన్ భాష మాట్లాడే ప్రజలు (కల్మిక్స్).

సమర్థనీయం కాదు

భాషను, మానవశాస్త్రాన్ని, తెగలను బట్టి భౌగోళిక విభజనలు చేయడం సమర్థనీయం కాదు. ఎందుచేతనంటే, కాలక్రమేణా యీ తేడాలు చాలా యుగాలనాటి ఆసియా ప్రాతివదికపైన ఆసియా భూభాగాలపైన వెలకొన్న చరిత్ర, నాగరికతగల కజాక్, ఉజ్బెక్, తజిక్, టర్కిమన్, కిర్గిజ్‌లాంటి "ఆసియా ప్రజలు" యీనాడు,పూర్వం యూరపియన్ ప్రజలకు ప్రత్యేక అడబాలైన అసేక అడబాలను అలవర్చుకున్నారు. ప్రకృతిపై మానవుని ప్రభావ ఫలితంగా యూరప్, ఆసియా ఖండాలు, ప్రకృతి దృశ్యాలలోకూడా చాలావరకు ఒకదాని నొకటి పోలి వున్నాయి. ఉదాహరణకు యీనాడు కకేసస్ ప్రాంతం, దాని ప్రకృతి దృశ్యాలనుబట్టి, యూరప్‌కు చెందుతుందా, లేక ఆసియాకు చెందుతుందా నిర్ణయించడం కష్టం.

కొంతమంది పండితులు చెప్పేదాని ప్రకారం ఆసియా అనేదిగాని, యూరప్ అనేదిగాని లేవు. యూరేసియా అనేది ఒకటే వుంది. దాన్ని విభజించడం కృతిమం ఈ సిద్ధాంతాన్ని "ఎంతవరకు యూరప్" అనే వ్యాసంలో బ్రిటిష్ భూగోళ శాస్త్రజ్ఞుడు పార్కర్, "ఆసియా" అనే పుస్తకంలో ప్రముఖ ప్రాచీనశాస్త్రజ్ఞుడైన పెర్రి గౌకౌండ్ లు బలపర్చారు

కాని, దీని అర్థం, అనాదినుంచీ వస్తున్న "యూరప్" "ఆసియా" అనే భావాన్ని అవిధిగా చేయబడిన ఖండ విభజనను వదలి పెట్టాలనా? అది ఎంత మాత్రం సాధ్యంకాదు. చారిత్రకంగా పర్వడిన ఆ విభాగాలు సంప్రదాయకంగా ప్రజల మనస్సులలో ఎక్కి [illegible] ఆసియా ప్రపంచ ప్రజలందరి సంస్కృతులకు [illegible] చెందినవై పోయాయి.

భౌగోళిక భావాలు

అంతేగాక, సంప్రదాయసిద్ధమైన ఆసియా, యూరప్ భావాలు ఏర్పడడానికి తోడ్పడుతున్నాయి ఆర్థిక, రాజకీయ చారిత్రక వర్గీకరణలలో చాలావాటిలో ఆసియా అంటే బ్రాయి పాత్ర గ్రంథాలలోను, శాస్త్రీయ పారస్పర్యతలోను విరివిగా ఉపయోగింపబడుతున్నాయి మరోమాటలో చెప్పాలంటే అవి ఎంత మామూలు పదాలు, సుకరమైన పదాలు అయిపోయాయంటే, మనం యీనాడు వాటిని అక్కరలేదనుకున్నా అవి పోవు. పశ్చిమ ఐరోపా ఆసియా, యూరప్ అనే పదాలు, భౌగోళిక